Registered No. HSE/49/2016. [Price : Rs.2-00 Paise]

RIGHT TO INFORMATION

సత్యమేవ జయతే

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 12 HYDERABAD, THURSDAY, SEPTEMBER 8, 2016.**

# ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 8th September, 2016.

## L.A. BILL NO. 12 OF 2016.

### A BILL FURTHER TO AMEND Dr. Y.S.R. HORTICULTURAL UNIVERSITY ACT, 2007.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-seventh Year of the Republic of India as follows:-

**1.** (1) This Act may be called Dr. Y.S.R. Horticultural University (Amendment) Act, 2016. — Short title and commencement.

(2) It shall be deemed to have come into force with effect from the 11th August, 2016.

**2.** In Dr. Y.S.R. Horticultural University Act, 2007, (herein after referred to as the principal Act), for the long title the following shall be substituted, namely:- — Substitution of long title, Act No. 30 of 2007

"An Act to establish and incorporate a university and affiliating university for the development of Horticultural Sciences in the State of Andhra Pradesh and matters connected therewith or incidental thereto".

**3.** In section 2 of the principal Act,- — Amendment of section 2.

(1) after sub-section (2), the following sub-section shall be inserted, namely:-

"(2a)'affiliated college/educational institution' means a college/ educational institution affiliated to the university in accordance with the Regulations";

(2) in sub-section (7), after the words "the University", the words "or affiliated to, or recognized by the University". shall be inserted;

(3) after sub-section (20), the following sub-section shall be inserted, namely,-

"(20a) 'institution' means an institution offering academic programmes or research in Horticultural Sciences, or any other courses as may be prescribed by the authorities as defined in the Act and includes a Polytechnic.";

(4) after sub-section (21), the following sub-section shall be inserted, namely,-

"(21a) 'polytechnic' means a polytechnic offering courses under Horticultural Sciences, or any other courses as may be prescribed by the authorities, as defined in the Act";

(5) after sub-section (22), the following sub-section shall be inserted, namely,-

"(22a) 'recognized college or recognized institution' means a college or institution as the case may be recognized by the University under the conditions prescribed.".

Amendment of section 3.

**4.** In section 3 of the Principal Act, after sub-section 2, the following sub-section shall be inserted, namely:-

"(2a) the University shall be a teaching, research, extension and affiliating University.".

Amendment of section 5.

**5.** In sub-section (1) of section 5 of the principal Act, after the words "learning and Scholarship", the words "and to streamline the Horticultural Education affiliate, recognize the College imparting Horticultural Sciences or any other courses as may be prescribed by the authorities," shall be added at the end.

Amendment of section 7.

**6.** In section 7 of the principal Act,-

(1) after sub-section (1), the following sub-section shall be inserted, namely:-

"(1a) to affiliate or recognise Colleges of Horticultural, Science or Polytechnics and to withdraw such affiliation or recognition in the manner as may be prescribed".

(2) after sub-section (4), the following sub-sections shall be inserted, namely:-

"(4a) to institute courses of study and to hold examinations for, and to confer diplomas to the Private Polytechnics in Horticultural, or any other courses as may be prescribed by the authorities, affiliated by the University;

(4b) to institute courses of study and to hold examination for, and to confer Post Graduate/Under Graduate degree to the Private Colleges

in Horticultural, or any other courses as may be prescribed by the authorities, affiliated by the University.".

Amendment of section 8.

**7.** In section 8 of the principal Act, in sub-section (1), after the word "maintained", the words "or affiliated or recognised" shall be inserted.

Amendment of section 11.

**8.** In section 11 of the principal Act, in sub-section (2), after clause (xiii), the following clause shall be added, namely,-

"(xiv) to affiliate or recognise colleges/educational institutions of Horticultural, or any other courses as may be prescribed by the authorities, including conditional affiliation or recognition of the colleges or educational institutions and to withdraw such affiliation or recognition on the recommendation of the Academic Council.".

Amendment of section 13.

**9.** In section 13 of the principal Act, in sub-section (3), after clause (ix), the following clause shall be added, namely,-

"(x) for the grant of affiliation or recognition or withdrawal of such affiliation or recognition of colleges/education institutions.".

Amendment of section 56.

**10.** In section 56 of the principal Act, in sub-section (5), after clause (xiv), the following clause shall be added, namely,-

"(xv) affiliation or recognition including conditional affiliation or recognition of colleges and polytechnics and withdrawal of such affiliation and for all other matters necessary for carrying out all or any of the purposes of the Act.".

Repeal of Ordinance No. 2 of 2016.

**11.** Dr. Y.S.R. Horticultural University (Amendment) Ordinance, 2016 is hereby repealed.

## STATEMENT OF OBJECTS AND REASONS

The proposal is relates to amend Dr. Y.S.R. Horticultural University Act, 2007. At Present, the educational institutions i.e., Colleges / Polytechnics in Horticultural sector are not adequate, given the acute dearth of skilled man power that is need for the targeted developments in the above said sectors in the State. It has been observed that several aspiring candidates are pursuing Horticultural Education in Other States due to shortage of Colleges and seats in Andhra Pradesh. In Order to meet the manpower requirement of the said sectors, it is essential to establish new institutions in the State of Andhra Pradesh. But, the financial situation of the State of Andhra Pradesh does not facilitate to permit the Government to start new colleges in Government sector. Considering the above position, it is necessary to amend Dr. Y.S.R. Horticultural University Act, 2007 (Act No. 30 of 2007) to incorporate certain provisions for grant of affiliation/recognition of Horticultural Colleges and Polytechnic Colleges in private sector, since presently, Dr. Y.S.R. Horticultural University is not conferred with the power of affiliation of any Private Colleges / Polytechnics in Horticulture Sciences.

In order to spread Horticultural education more effectively by encouraging establishment of polytechnics / colleges in the private sector in the fields of Horticultural Sciences and to enhance equitable access to quality education to all segments of society, it has been felt necessary to confer the power of affiliation to the University to accord affiliation / recognition to the colleges that impart Horticultural education as per the norms and standards set by the University and to withdraw such affiliation or recognition granted to the colleges or institutions that do not meet the aims and abjectives of imparting Horticultural education, by suitably amending the provision of the Act.

Accordingly, it has been decided to amend the Dr. Y.S.R. Horticultural University Act, 2007 (Act No. 30 of 2007) suitably. It has therefore become necessary to amend the said Act.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, Dr. Y.S.R. Horticultural University (Amendment) Ordinance, 2016 (A.P. Ordinance No.2 of 2016) was promulgated by the Governor on the 5th August, 2016.

The Bills seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**PRATHIPATI PULLA RAO,**
*Minister for Agriculture, Agri-Processing,*
*Marketing & Warehousing,*
*Animal Husbandry, Dairy Development and Fisheries.*

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

Dr. Y.S.R. Horticultural University (Amendment) Bill, 2016, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**PRATHIPATI PULLA RAO,**
*Minister for Agriculture, Agri-Processing,*
*Marketing & Warehousing,*
*Animal Husbandry, Dairy Development and Fisheries.*

**K. SATYANARAYANA RAO,**
*Secretary to State Legislature (i/c).*

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసన సభలో
2016, సెప్టెంబరు 8వ తేదీన ప్రవేశపెట్టబడినది.

2016లోని 12వ శాసనసభ బిల్లు

## డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయ చట్టము, 2007ను ఇంకనూ సవరించుటకైన బిల్లు

భారత ప్రజా రాజ్యపు అరవై ఏడవ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధంగా శాసనం చేసింది :-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయ (సవరణ) చట్టము, 2016 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, 2016, ఆగస్టు 11వ తేదీన అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

దీర్ఘ శీర్షికను ఉంచుట. 2007లోని 30వ చట్టము.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయ చట్టము, 2007లోని దీర్ఘశీర్షికకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా:-

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఉద్యాన శాస్త్రముల అభివృద్ధి కొరకు విశ్వవిద్యాలయము మరియు అనుబంధ విశ్వవిద్యాలయమును స్థాపించి, నిగమిత మొనర్చుటకు మరియు అందుకు సంబంధించిన లేక దానికి ఆనుషంగిక విషయములకైన చట్టము.".

2వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టము యొక్క 2వ పరిచ్ఛేదములో,-

(1) ఉప-పరిచ్ఛేదము (2) తరువాత, ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా:-

"(2ఎ) 'అనుబంధ కళాశాల/విద్యా సంస్థ' అనగా వినియమములననుసరించి విశ్వవిద్యాలయానికి అనుబంధమైనట్టి కళాశాల/విద్యా సంస్థ అని అర్థము;

(2) ఉప-పరిచ్ఛేదము (7)లో "విశ్వవిద్యాలయము" అను పదముల తరువాత "లేక దానికి అనుబంధమైన లేక విశ్వవిద్యాలయముచే గుర్తించబడిన" అను పదములను చొప్పించవలెను;

(3) ఉప-పరిచ్ఛేదము (20) తరువాత, ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా:-

"(20ఎ) 'సంస్థ' అనగా ఈ చట్టములో నిర్వచించినట్లుగా ఉద్యాన శాస్త్రములలో లేదా ప్రాధికార సంస్థలచే విహితపరచబడునట్టి ఏవేని ఇతర కోర్సులలో అకడమిక్ కార్యక్రమములను లేదా పరిశోధనలను సమకూర్చు సంస్థ అని అర్థము ఇందులో పాలిటెక్నిక్ కూడా చేరియుండును.".

(4) ఉప-పరిచ్ఛేదము (21) తరువాత, ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా :-

"(21ఎ) 'పాలిటెక్నిక్' అనగా ఈ చట్టములో నిర్వచించినట్లుగా ఉద్యాన శాస్త్రముల క్రింద లేదా ప్రాధికార సంస్థలచే విహితపరచబడునట్టి ఏవేని ఇతర కోర్సులను సమకూర్చు పాలిటెక్నిక్ అని అర్థము;

(5) ఉప-పరిచ్ఛేదము (22) తరువాత, ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా :-

"(22ఎ) 'గుర్తింపు పొందిన కళాశాల లేక గుర్తింపు పొందిన సంస్థ' అనగా విహితపరచబడిన నిబంధనల క్రింద విశ్వవిద్యాలయముచే గుర్తించబడునట్టి కళాశాల లేక సందర్భానుసారం సంస్థ అని అర్థము;".

3వ పరిచ్ఛేదమునకు సవరణ.

**4.** ప్రధాన చట్టము యొక్క 3వ పరిచ్ఛేదములో, ఉప-పరిచ్ఛేదము (2) తరువాత ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా :-

"(2ఎ) విశ్వవిద్యాలయము బోధన, పరిశోధన, విస్తరణ మరియు అనుబంధమై ఉన్నట్టి విశ్వవిద్యాలయము అయి ఉండవలెను.".

5వ పరిచ్ఛేదమునకు సవరణ.

**5.** ప్రధాన చట్టము యొక్క 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో, "అధ్యయనము మరియు స్కాలరు షిప్పు" అను పదముల తర్వాత, "మరియు ఉద్యాన శాస్త్రములు లేదా ప్రాధికార సంస్థలచే విహితపరచబడునట్టి ఏవేని ఇతర కోర్సులు గరపే కళాశాలను అనుబంధించి, గుర్తించుట, ఉద్యాన విద్యను క్రమబద్ధం చేయుట" అను పదములను చివర చేర్చవలెను.

7వ పరిచ్ఛేదమునకు సవరణ.

**6.** ప్రధాన చట్టము యొక్క 7వ పరిచ్ఛేదములో,-

(1) ఉప-పరిచ్ఛేదము (1) తరువాత, ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా :-

"(1ఎ) ఉద్యాన శాస్త్ర కళాశాలలను లేదా పాలిటెక్నిక్‌లను అనుబంధించుట లేదాగుర్తించుట మరియు విహితపరచబడునట్టి రీతిలో అట్టి అనుబంధమును లేదా గుర్తింపును ఉపసంహరించుట.".

(2) ఉప-పరిచ్ఛేదము (4) తరువాత, ఈ క్రింది ఉప-పరిచ్ఛేదములను చొప్పించవలెను, అవేవనగా :-

"(4ఎ) విశ్వవిద్యాలయమునకు అనుబంధముగా ఉన్న ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో ఉద్యాన శాస్త్రములో అధ్యయన కోర్సులను లేదా ప్రాధికార సంస్థలచే విహితపరచబడునట్టి ఏవేని ఇతర కోర్సులను ప్రారంభించి, పరీక్షలు నిర్వహించుటకు మరియు డిప్లొమాలను ప్రదానం చేయుటకు;

(4బి) విశ్వవిద్యాలయమునకు అనుబంధముగా ఉన్న ప్రైవేటు కళాశాలలలో ఉద్యాన శాస్త్రములో అధ్యయన కోర్సులను లేదా ప్రాధికార సంస్థలచే విహితపరచబడునట్టి ఏవేని ఇతర కోర్సులను ప్రారంభించి, పరీక్ష నిర్వహించుటకు మరియు పోస్టుగ్రాడ్యుయేటు/అండర్ గ్రాడ్యుయేటు డిగ్రీలను ప్రదానం చేయుటకు.".

8వ పరిచ్ఛేదమునకు సవరణ.

**7.** ప్రధాన చట్టము యొక్క 8వ పరిచ్ఛేదములోని, ఉప-పరిచ్ఛేదము (1)లో, "నిర్వహించబడిన" అను పదము తర్వాత, "లేదా అనుబంధించబడిన లేదా గుర్తించబడిన" అను పదములను చొప్పించవలెను.

8. ప్రధాన చట్టము యొక్క 11వ పరిచ్ఛేదములోని, ఉప-పరిచ్ఛేదము (2)లో, ఖండము (xiii) తరువాత ఈ క్రింది ఖండమును చేర్చవలెను, అదేదనగా :- 11వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(xiv) కళాశాలల లేదా విద్యా సంస్థల యొక్క షరతులతో కూడిన అనుబంధం లేదా గుర్తింపుతో సహా ఉద్యాన శాస్త్రములో లేదా ప్రాధికార సంస్థలచే విహితపరచబడునట్టి ఏవేని ఇతర కోర్సులలో కళాశాలలు/విద్యా సంస్థలను అనుబంధించుట లేదా గుర్తించుట మరియు అకడమిక్ కౌన్సిలు యొక్క సిఫారసుపై అట్టి అనుబంధమును లేదా గుర్తింపును ఉపసంహరించుట.".

9. ప్రధాన చట్టము యొక్క 13వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (3)లో, ఖండము (ix) తరువాత, ఈ క్రింది ఖండమును చేర్చవలెను, అదేదనగా :- 13వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(x) అనుబంధమును లేదా గుర్తింపును మంజూరు చేయుట లేదా కళాశాలల/విద్యా సంస్థల యొక్క అట్టి అనుబంధమును లేక గుర్తింపును ఉపసంహరించుట కొరకు.".

10. ప్రధాన చట్టము యొక్క 56వ పరిచ్ఛేదములో, ఉప-పరిచ్ఛేదము (5)లో ఖండము (xiv) తరువాత, ఈ క్రింది ఖండమును చేర్చవలెను, అదేదనగా :- 56వ పరిచ్ఛేదమునకు సవరణ.

" (xv) ఈ చట్టము యొక్క అన్నీ లేక ఏవేని ప్రయోజనములను నెరవేర్చుటకు అవసరమైన ఇతర అన్ని విషయముల కొరకు కళాశాలలు మరియు పాలిటెక్నిక్‌లను అనుబంధించు లేక గుర్తించు షరతుతో సహా అనుబంధించుట లేక గుర్తించుట మరియు అట్టి అనుబంధమును ఉపసంహరించుట.".

11. డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయ (సవరణ) అధ్యాదేశము, 2016 ఇందుమూలముగా రద్దు చేయబడినది. 2016లోని 2వ అధ్యాదేశము రద్దు.

## ఉద్దేశాలు - కారణాలు

ఈ ప్రతిపాదన డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయ చట్టము, 2007ను సవరించుటకు సంబంధించినది. ప్రస్తుతం ఉద్యాన రంగంలో ఉన్న విద్యా సంస్థలు అనగా కళాశాల / పాలిటెక్నికులు తగినన్ని లేనందున, రాష్ట్రంలోని సదరు రంగంలో ఆశించిన అభివృద్ధులకు అవసరమైనట్టి నైపుణ్యము కలిగిన మానవశక్తి చాలా తక్కువగా ఉన్నది. ఆంధ్రప్రదేశ్‌లో కళాశాలలు మరియు సీట్లు తక్కువగా ఉన్నందున చాలామంది ఆశావహులైన అభ్యర్థులు, ఇతర రాష్ట్రాలలో, ఉద్యాన విద్యను అభ్యసిస్తున్నట్లు తెలియవచ్చింది. సదరు రంగాలలో అవసరమైన మానవశక్తి లోటును పూరించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త సంస్థలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతో ఉన్నది. అయితే, ప్రభుత్వ రంగంలో కొత్త కళాశాలలను ప్రారంభించడానికి తగినన్ని ఆర్థిక పరిస్థితులు లేవు. పై పరిస్థితి దృష్ట్యాను, డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయము సదరు శాస్త్రాలలో గల ప్రైవేటు కళాశాలలు / పాలిటెక్నికులకు అనుబంధము మరియు గుర్తింపులు ప్రస్తుతం లేనందున డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయ చట్టము, 2007 (2007లోని 30వ చట్టము)ను తగువిధంగా సవరించుట ద్వారా, ప్రైవేటు రంగంలోని ఉద్యాన కళాశాలలు మరియు పాలిటెక్నికులకు అనుబంధము మరియు గుర్తింపును మంజూరుచేసే కొన్ని నిబంధనలను అందు చొప్పించవలసిన అవసరం ఏర్పడింది.

ఉద్యాన శాస్త్ర రంగాలలో, ప్రైవేటు పాలిటెక్నికులు / కళాశాలలను ప్రోత్సహించడం ద్వారా, ఉద్యాన విద్యను మరింత సమర్థవంతంగా విస్తరింపజేయడానికి, సంఘంలోని అన్ని వర్గాల వారికి నాణ్యత కలిగిన ఉద్యాన విద్యకు సమానమైన అవకాశాలను పెంపొందించవలసిన అవసరం ఉన్నందునను, చట్టము యొక్క నిబంధనలను తగురీతిగా సవరించుట ద్వారా, విశ్వవిద్యాలయము నిర్ణయించిన పద్ధతులు మరియు ప్రమాణాలను అనుసరించి ఉద్యాన విద్యను గరపే కళాశాలలకు అనుబంధము / గుర్తింపును ఒసగే అధికారాన్ని సదరు విశ్వవిద్యాలయానికి సంక్రమింపజేయడానికి మరియు సదరు పద్ధతులు, ప్రమాణాలను పాటించని విద్యా సంస్థల యొక్క అనుబంధమును మరియు గుర్తింపును ఉపసంహరించవలసిన అవసరం ఏర్పడింది.

తదనుసారంగా డా॥వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయ చట్టము, 2007 (2007లోని 30వ చట్టము)ను తగురీతిగా సవరించాలని నిర్ణయించడం జరిగింది. అందుచేత సదరు చట్టమును సవరించవలసిన అవసరం ఏర్పడింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి, అధివేశనావశానమై ప్రస్తుతము సమావేశంలో లేనందునను, పై నిర్ణయమును వెంటనే అమలు పరచవలసిన అవసరం ఉన్నందునను, డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయ (సవరణ) అధ్యాదేశము, 2016 (2016లోని 2వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను గవర్నరు 2016, ఆగష్టు, 5వ తేదీన జారీ చేశారు.

ఈ బిల్లు పై అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టుటకు మరియు పై నిర్ణయమును అమలుపరచుటకు ఉద్దేశించబడినది.

**ప్రత్తిపాటి పుల్లారావు,**
వ్యవసాయ, వ్యవసాయ ప్రాసెసింగు, మార్కెటింగు &
గిడ్డంగులు, పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ,
ఉద్యానవనం మరియు పట్టుపరిశ్రమల శాఖ మంత్రి.

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.

డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు, 2016ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తం గవర్నరుకు సమర్పించవలెను.

**ప్రత్తిపాటి పుల్లారావు,**
వ్యవసాయ, వ్యవసాయ ప్రాసెసింగు, మార్కెటింగు & గిడ్డంగులు, పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ, ఉద్యానవనం మరియు పట్టుపరిశ్రమల శాఖ మంత్రి.

**కె. సత్యనారాయణ రావు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Hyderabad.